# బాబాగారి దర్శనం

బి.యస్.ఎన్. మూర్తి



ఆస్తికరావుకి దేవుణ్ణి చూడాలని చాలాకాలంనుండి కోరికగా ఉండేది. కాని, ఎన్ని పూజలు చేసినా, ఎన్ని కోవెళ్ళు తిరిగినా రాతిబొమ్మలేగాని దేవుడు ప్రత్యక్షం అవలేదు. అందుకోసం తపస్సు కూడా ప్రారంభిద్దామనుకున్నాడుగాని-మధ్యలోనే ఆయువు తీరిపోతుందేమోనన్న డౌట్ వచ్చి మానేశాడు.

అటువంటి ఆస్తికరావు కోరిక తీరేలా దేశంలో బ్రహ్మానంద బాబాగారు అవతరించారు. ఆయన స్వయంగా 'నేనే దేవుడ్నని' చెప్పుకోవడంతో ఏ విష్ణుమూర్తో వైకుంఠంనుండి డైరెక్టుగా దిగి వచ్చి, భూలోకవాసుల్ని ఉద్ధరించడానికి అవతారమెత్తాడని భావించి ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ప్రతి ఇంట్లోనూ ఆయన ఫోటోలూ, భజనమందిరాలూ వెలిసాయి. తన భక్తులందరికీ చచ్చేక మోక్షం సిద్ధించేలా ఆయన వరాలిచ్చేస్తున్నారు. అంచేత పాపాలు చేసినవాళ్ళంతా తద్వారా పుణ్యాత్ములైపోతున్నారు. దేవుడు తమకి అందుబాటులోనే వున్నాడన్న భరోసాకొద్దీ ప్రజల్లో చాలామంది మితిమీరి పాపాలు చెయ్యసాగారు.

ఆస్తికరావు బాబాగారి భజనల విషయంలో లోటేమీ చెయ్యలేదు. అట్టహాసంగా పూజాకార్యక్రమాలు

నిర్వహిస్తున్నాడు. ఎక్కువగా పూజలుచేస్తే బాబాగారి ఫోటో నుండి తీర్థమో, అమృతమో, బంగారమో పడుతుందని బాబాగారి భక్తుల విశ్వాసం. ఆ ప్రకరావు ఒక సారి పూజచేస్తుంటే బాబాగారి ఫోటో క్రిందనుండి ద్రవరూపంలో ఏదో కారసాగింది.

ఆ ప్రకరావు బ్రహ్మానంద భరితుడై ఆ తీర్థం సేవించడానికి చెంగున గంతేసి ఫోటో దగ్గరి కెళ్ళాడు. కాని, అంతలోనే ఒక ఎలక ఫోటో వెనుకనుండి ఆ ప్రకరావు తలమీదకి దూకి మళ్ళీ ఎటో పారిపోయింది.

దాంతో ఆ ప్రకరావు ఖంగుతిని బాబాగారు స్వహస్తాలతో ఇచ్చే తీర్థం మాత్రమే గ్రోలి తరించాలన్న నిర్ణయం గట్టిగా తీసుకున్నాడు. ఆ ఉద్దేశ్యం కలిగాక బాబాగారి దర్శనార్థం బయల్దేరాడు. వెళ్ళేముందు తన మిత్రుడైన నా ప్రకరావుని తనకి తోడుగా రమ్మని బ్రతిమాలి చివరకి ఎలాగైతేనేం ఒప్పించి, తనతో బయలేరదీసాడు. నా ప్రకరావు బాబాలకీ దేవుళ్ళకీ బద్ధవ్యతిరేకి. కాని మిత్రుని పోరుపడలేకా, బాబాగారి లోగుట్టు స్వయంగా బద్దలు చేయ్యాలనే కాంక్షతోటీ అంగీకరించాడు.

బాబాగారి దర్శనం మొదట ఆ ప్రకరావుకి లభించింది. బాబాగారు ఆయన భక్తికిమెచ్చి గాలిలో వెయ్యి రూపాయలు సృష్టించి ఇచ్చారు. ఆ ప్రకరావు బ్రహ్మానంద భరితుడయ్యేడు.

తర్వాత నా ప్రకరావు అపనమ్మకంగానే బాబాగారి ఎదుటపడ్డాడు. బాబాగారు గాలిలో వంద రూపాయలుమాత్రం సృష్టించి ఇచ్చారు. నా ప్రకరావు ఈ చిత్రం చూసి విభ్రాంతపోయాడు. ఆ నోటు చూసేసరికి అతని సందేహాలన్నీ పటాపంచలైపోయాయి దబ్బందుకొని బయటకి వచ్చాడు.

శూన్యంలోనుంచి సృష్టింపబడిన ఆ సొమ్ము మళ్ళీ అకస్మాత్తగా మాయమైపోదన్న గ్యారంటీ ఏం లేదెలాగ చెప్మా అనే శంక అతన్ని పీడించసాగింది. అతనలా ఆలోచిస్తూండగా ఆ ప్రకరావు ఓ మెరుపులాంటి సలహా ఇచ్చాడు. "ఈ సొమ్ము మన పేరే మనియార్డర్లు చేసేసుకుందాం. ఒకవేళ మనం ఎం.ఓలు చేసాక ఈ డబ్బు అదృశ్యమైపోతే పోస్టలు డిపార్టుమెంట్ వాళ్ళే మనకి డబ్బు ఇచ్చుకుంటారు" అని.

నా ప్రకరావుకి ఈ సలహా

నచ్చింది. ఇద్దరూ పోస్టాఫీసు కెళ్ళారు. ఇద్దరికీ చదువు అంతంత మాత్రమే. మనియార్డర్ ఫారం నింపడం చేతగాక అక్కడున్న ఒకతనిని సహాయం కోరారు. ఆ వ్యక్తి ఏదో గాభరాలో వుండడం చేత ఆస్తికరావు పేర వెయ్యి రూపాయలకి బదులు వంద రూపాయలు. నాస్తికరావు పేర వందకి బదులు వెయ్యిరూపాయలు మనియార్డరు చేసాడు! ఆ పొరబాటు ఇద్దరిలో ఎవరూ చదువు రాక పోవడంచేత గమనించలేదు. తమ సొమ్ముకింక ఢోకాలేదని సంతోషంతో బయల్దేరి ఇళ్ళకొచ్చేరిద్దరూ.

ఇంటికొచ్చేక ఆస్తికరావు పేర వంద రూపాయలు ఎం. ఓ వచ్చింది. తనకు వెయ్యి రూపాయలు రావలసింది వంద వచ్చేసరికి అతను మొదట ఆశ్చర్యపోయాడు. తర్వాత బాబాగారిమీద కోపంతో చిందులేసాడు. ఇచ్చినట్టే ఇచ్చి, పోస్టల్ డిపార్ట్ మెంట్ లో తన సొమ్ము తగ్గించేసిన బాబా దొంగ బాబా అనే దగుల్బాజీ బాబా అని తీర్మానించుకొన్నాడు.

నాస్తికరావు తనకి వందకి బదులు వెయ్యి రూపాయలు ఎం.ఓ అందేసరికి పరమానంద భరితుడయ్యేడు. 'బాబాగారి మహిమలిలా ఉంటాయిగదా!' అనుకున్నాడు తన్మయత్వంతో. ఇన్నాళ్ళూ బాబాలని నమ్మనందుకు తన బుద్ధిహీనతకి తనను తనే నిందించుకొన్నాడు. వంద రూపాయలు ఎం ఓ చేస్తే వెయ్యి వస్తుంది. వెయ్యి రూపాయలు మళ్ళీ ఎం. ఓ. చేస్తే ఇంకెంత పెరుగుతుందోన్న బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది నాస్తికరావుకి. వెంటనే పోస్టాఫీసుకి వెళ్ళి తన పేర తనే మళ్ళీ వెయ్యి రూపాయలూ ఎం ఓ చేసుకొని ఇంటికొచ్చి దానికోసం ఆత్రంగా ఎదురు చూడసాగాడు. *

సుప్రసిద్ధ రచయిత్రి సి. ఆనందరామం మా పాఠకులకి ప్రత్యేకంగా అర్పిస్తున్న నవల 'కాల్ గర్ల్' వచ్చే సంచిక నుంచి ధారావాహికంగా ప్రారంభమవుతుంది.

**'కాల్ గర్ల్'**

**సి. ఆనందారామం సీరియల్**